# ANNAMACHARYA INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES RAJAMPET

(AUTONOMOUS)

Approved by AICTE, New Delhi. Affiliated to Jawaharlal Nehru Technological University, Anantapuramu

Accredited by NBA & NAAC with 'A' Grade. Recognized by UGC, New Delhi under section 2(f) & 12(B).


---

## NSS Unit

Dt: 31-12-2022

## Progress Report for the Month of December 2022

**Event-1:**

Name of the event : Awareness on HIV-AIDS-Essay writing

Date and Time of the event : 01-12-2022

No. of Participants : 50

Details of Resource Person/s : --

Description of the event : The students of AITS attended to Essay writing competition in the view of International AIDS Day. Through this program an awareness created among the student

**Event-2:**

Name of the event : Blood Donation program

Date and Time of the event : 21-12-2022

Target Audience :all the students

No. of Participants : 350

Details of Resource Person/s : Indian Red-Cross Society

Description of the event : All the students are arranged blood donation program collaboration with Indian Red Cross , kadapa on 21-12-2022 to create awareness among students about importance of donating blood and save the life. On this occasion 175 units of blood donated by AITS students and was inaugurated by ZP Chairman, MLA, DFO, Social Forest DFO, Sri C.Yella Reddy and principal of AITS,etc.

**Event-3:**

Name of the event : Plantation Program

Date and Time of the event : 21-12-2022

No. of Participants : 150

Details of Resource Person/s : DFO & Social Forest DFO

Description of the event : The students of AITS attended to plantation program and planted 100 plants in the view of AP CM Birthday.

**Signature of the Coordinator**

**(Dr.L. Obulapathi)**

## Images of Activities

### 1. Aids-HIV awareness-Essay Writing on 01-12-2022



2. Blood Donation Camp-Awareness Program on 21-12-2022



ABN ఆంధ్రజ్యోతి

లతో రైతుల కోసం, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.

**కళాశాలలో రక్తదాన శిబిరం**

రాజంపేట, డిసెంబరు 21: రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, డీఎఫ్‌వో వివేక్, సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వో నాగమునేశ్వరమ్మ, ఆర్డీవో కోదండరామిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్‌ఎంవీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం అభినందనీయమని, అలాగే మొక్కల పెంపకం పర్యావరణానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

Date: 22/12/2022, Edition: ANNAMAYYA(ANNAMAYYA DISTRICT RAYACHOTY), Page: 8
Source : https://epaper.andhrajyothy.com




BLOOD DONATION CAMP
DONATE BLOOD SAVE LIFE
DATE : 21-12-2022




ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ








# అన్నమాచార్య కళాశాలలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

రాజంపేట. డిసెంబర్.21(తరణం(ప్రతినిధి)





రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన కేక్ ను రాజంపేట జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, డీఎఫ్ఓ వివేక్ (ఐఎఫ్ఎస్), నాగమునీశ్వరమ్మ డీఎఫ్ఓ సోషల్ ఫారెస్టు, ఆర్డీఓ కోదండరామిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు కట్ చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు పంచిపెట్టారు.అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ, ఎఐటీఎస్ ,ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు.అనంతరం కళాశాల ఆవరణలో అటవీశాఖ వారి సౌజన్యంతో చెట్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్ లు మాట్లాడుతూ అన్ని దానాలుకంటే రక్తదానం మిన్న అని కొనియాడారు. ఆపద సమయంలో దాతలు ఇచ్చిన రక్తం ఎందరో ప్రాణాలను కోపాడుతుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. చెట్లు స్వచ్ఛమైన గాలితోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కావున ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం డీఎఫ్ఓ వివేక్ మాట్లాడుతూ చెట్లకు మనుషులకు ఉన్న అనుబంధాన్ని క్లుప్తంగా వివరిస్తూ చెట్లువల్ల ఉపయోగాలు గురించి తెలియజేశారు. తదుపరి విద్యార్థులు సివిల్ సర్వీసెస్ కు ఎలా ప్రిపేర్ కావాలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డీఎఫ్ఓ నాగమునీశ్వరమ్మ విద్యార్థులు చెట్ల గురించి, అడవులకు సంబంధించి అడిగిన సందేహాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం ఆర్డీఓ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సేవా కార్యక్రమాలు దీర్ఘకాలికంగా గుర్తుండిపోతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిభిరాన్ని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు 175 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు తమ కళాశాలలో నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్,ఆర్డీఓ, డీఎఫ్ఓ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.